ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు మూడు, నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

డిగ్రీ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీకాం, బీబీఏ, బీఏ, బీబీఏ రిటైల్ ఆపరేషన్స్, బీబీఏ లాజిస్టిక్స్, బీబీఏ ఫ్యాషన్ మేనేజ్మెంట్, బీబీఏ ఫ్యాషన్ డిజైన్ మేనేజ్మెంట్, బీబీఏ బిజినెస్ అనలిటిక్స్ మూడు, అయిదో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలి

అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలని జీడిమెట్ల ఫైర్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్, నందానగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బుధవారం విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరిగినప్పుడు అధికారులకు సమాచారం ఇవ్వడం, నియంత్రణ పద్ధతులు పాటించడంతో ఆస్తి, ప్రాణ నష్టం నివారించవచ్చన్నారు.

– జగద్గిరిగుట్ట, మార్చి 5

దాహం.. దాహం.

- వేసవి ఆరంభంలోనే నీటి కష్టాలు మొదలు.. తగ్గుతున్న భూగర్భ జలాలు
- బుక్ చేసుకున్న రెండు రోజులకు ట్యాంకర్లు .. ఆందోళన చెందుతున్న ప్రజలు

జీడిమెట్లలో ఫిల్లింగ్ పాయింట్ వద్ద వాటర్ ట్యాంకర్లు

కుత్బుల్లాపూర్ జోన్, మార్చి 5: వేసవి ఆరంభంలోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మంచినీటి సమస్య తీవ్రమవుతోన్నది. గత నెల రోజుల నుంచి మంచినీటి కొరత ఎక్కువ కావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో రోజు విడిచి రోజు గోదావరి జలాలను ఇంటింటికీ పంపిణీ చేసేవారు. వేసవితో సంబంధం లేకుండా సమృద్ధిగా నీటి కొరత లేకుండా అధికార యంత్రాంగం పనిచేసింది. కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి లేకుండా పోయింది. కుత్బుల్లాపూర్ ఐడీపీఎల్ జలమండలి పరిధిలో నాలుగు రోజులకు ఒకసారి మంచి నీటిని సరఫరా చేస్తున్నారు. కేవలం అర్ధగంటపాటు , అది కూడా లోప్రెషర్‌తో నీటి సరఫరా జరుగుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చాలీచాలని నీటితో ఇబ్బందులు పడుతున్నామని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.

నీటి కొరతను తీర్చేందుకు అధికార యంత్రాంగం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నా సరిపోవడంలేదు. కేవలం కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ పరిధిలో రోజుకు 300 బుకింగ్స్ అవుతున్నాయి. ఉదయం 6 నుంచి సాయంత్రం 8 గంటల వరకు ఒక రోజుకు 250 ట్యాంకర్లు సరఫరా చేస్తున్నట్లు జలమండలి మేనేజర్ అశోక్ తెలిపారు. ఒకరు ట్యాంకర్ బుక్ చేసుకుంటే 20 నుండి 25 గంటల సమయం వరకు వేచి ఉండాల్సి వస్తుందని, ట్యాంకర్ల బుకింగ్ సంఖ్య పెరగడంతో దానికి అనుగుణంగా సరఫరాను పెంచేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఐదువేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకర్‌కు డొమెస్టిక్ బుకింగ్ రూ .500, కమర్షియల్ రూ .850 చొప్పున చార్జీలు వసూలు చేస్తున్నారు.

ప్రైవేట్ ట్యాంకర్లకు పెరిగిన డిమాండ్

జలమండలి సరఫరా చేసే నీళ్లు సరిపోక పోవడంతో అపార్ట్‌మెంట్, ఇతర జన సముదాయం ఉన్న ప్రాంతాల్లో నీటి కొరత తీవ్రంగా ఉంది. కుత్బుల్లాపూర్ విలేజ్, జీడిమెట్ల విలేజ్, పేట్‌బషీరాబాద్, అంగడిపేట విలేజ్, గోదావరి హోమ్స్, గాయత్రి నగర్ లాంటి జన సమూహ ప్రాంతాల్లో నీటి కొరత తీవ్రంగా ఉండగా.. ప్రైవేట్ ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ వాటర్ సప్లై నిర్వాహకులు .. 5000 లీటర్ల సామర్థ్యం గల ట్యాంకర్‌కు గతంలో రూ .800 ఉండగా, ప్రస్తుతం రూ. 1000 నుండి 1500 వరకు వసూలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

కొన్ని సంఘటనలు

- రంగారెడ్డినగర్ డివిజన్, ఆదర్శనగర్‌లో ట్యాంకర్లు బుక్ చేసుకుంటే రెండు రోజులకు చేరుకుంటున్నాయి. కాలనీలోని 4 బోర్లు ఎండిపోయాయి.
- జగద్గిరిగుట్ట డివిజన్, షిర్డీ హిల్స్‌లో పలు చోట్ల లోప్రెషర్ సమస్య ఉంది.
- మక్దూం నగర్, సోమయ్య నగర్, శ్రీనివాస్ నగర్ ప్రాంతాల్లో నీటి కొరత ఉన్నది.
- బహదూర్ పల్లి, గండిమైసమ్మ, దూలపల్లి పరిసరాల్లో ప్రైవేట్ ట్యాంకర్లను ఆశ్ర యిస్తున్నారు. పదివేల లీటర్ల కెపాసిటీ కలిగిన ట్యాంకర్‌కు రూ.1500 నుంచి రూ. 1800 వరకు వసూలు చేస్తున్నారు. ఇటీవల జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారులు ప్రైవేట్ ట్యాంకర్లను నిలిపివేయడంతో తాగునీటి ఇబ్బందు లు రెట్టింపు అయ్యాయని పలువురు వాపోతున్నారు.

తీవ్రంగా మంచినీటి కొరత

వేసవి రాకముందే నీటి కొరత తీవ్రంగా ఉన్నది. ఇప్పటికే నాలుగు రోజులకు ఒకసారి గోదావరి నీళ్లు వస్తుండడంతో తాగేందుకు బయట నీటిని రోజుకు ఒకసారి రెండు క్యాన్ల చొప్పున కొనుక్కోవలసిన పరిస్థితి నెలకొంది. గతంలో గోదావరి తాగునీటితో ఈ సమస్య లేకుండే. వెంటనే అధికారులు నీటి సమస్యను తీర్చాలి.

– మమత, చింతల్

లో ప్రెషర్‌తో వస్తున్నాయి..

లో ప్రెషర్ సమస్యతో చాలీచాలని నీళ్లు వస్తున్నాయి. దీంతో కుటుంబ అవసరాలకు సరిపోవడం లేదు. బయట ప్రైవేటు వ్యక్తులను సంప్రదించాల్సిన అవసరం ఏర్పడుతుంది. నాలుగు రోజులకు ఒకసారి రావడంతో చాలా ఇబ్బందిగా ఉంది. దీనికి తోడు బోరు నీళ్లు కూడా రావడం లేదు. సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలి.

– లక్ష్మణ్, సుచిత్ర

కమర్షియల్ గా మార్చుకోమంటున్నారు..

నోటీసులిస్తం, కనెక్షన్ కట్ చేస్తాం అని జలమండలి సిబ్బంది బెదిరిస్తున్నారు. నీళ్లు ఇస్తున్నదే నెలలో 10 రోజులు... అదికూడా గంట మాత్రమే. వ్యాపారం చేసేవారిని కమర్షియల్ కనెక్షన్ తీసుకోమనాలి కానీ... ఇళ్లను కమర్షియల్‌గా మార్చుకోవాలని జలమండలి సిబ్బంది చెప్పడం సరికాదు.

– చంద్ర శేఖర్ , ఆదర్శ నగర్

అల్లాపూర్ డివిజన్‌లో నీటి కష్టాలు..

అల్లాపూర్ : అల్లాపూర్ డివిజన్‌లోని పలు ప్రాంతాలకు లో ప్రెషర్‌తో నీళ్లు సరఫరా అవుతున్నాయి. దీనిపై జలమండలి అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా... పైనుంచి నీళ్లు తక్కువగా వస్తున్నాయని సమాధానం ఇస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇంకా వేసవికాలం ప్రారంభం కాకముందే తమకు నీటి కష్టాలు మొదలయ్యాయని గగ్గోలు పెడుతున్నారు.

బోర్లు ఎండుతున్నాయి..

మూసాపేట వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌లో క్యూలో ఉన్న ట్యాంకర్లు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 5: ఒకవైపు ఎండలు ముదురుతుంటే.. మరోవైపు భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటుతున్నాయి. కాలనీలు, బస్తీల్లో, అపార్టుమెంట్లు, గేటెడ్ కమ్యూనిటీల్లో బోరు బావులు ఎండిపోతున్నాయి. తాగునీటి కోసం జలమండలి టాంకర్లతో పాటు ప్రైవేటు ట్యాంకర్లపై ఆధారపడుతున్నారు. వేసవి రాకముందే నీటి కష్టాలు మొదలు కావడంతో... వచ్చే రెండు నెలలు నీటి కష్టాలు ఎలా ఉంటాయో అని ప్రజలు భ యాందోళన చెందుతున్నారు.

రెట్టింపైన ట్యాంకర్ల బుకింగ్..

కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రతిరోజు 29 ఎంజీడీల నీటిని సరఫరా చేస్తుండగా... రానున్న వేసవి కోసం మరో 3 ఎంజీడీల నీటిని అదనంగా సరఫరా చేయాలని ఉన్నతాధికారులకు జలమండలి అధికారులు నివేదికను అందించారు. మరోవైపు ప్రతిరోజు 15 ఫిల్లింగ్ స్టేషన్ల ద్వారా బుకింగ్ చేసుకునే వారికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. గత ఏడాది మార్చి ప్రారంభంలో ప్రతిరోజు 580 ట్యాంకర్లను బుక్ చేసుకుంటే... ఏడాది మార్చి నెల ప్రారంభంలోనే ప్రతిరోజు 1264 ట్యాంకర్లను బుక్ చేస్తున్నారు. ఈ ఏడాది అదనంగా మరో 28 ట్యాంకర్లను కేటాయించి... బుకింగ్ చేసిన వారికి 24 గంటల్లోనే ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. మరోవైపు కమర్షియల్ భవనాలు ఉన్న యజమానులు ప్రైవేట్ ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేస్తున్నారు.

తగ్గుతున్న భూగర్భ నీటి మట్టాలు..

నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో రోజురోజుకు భూగర్భ నీటిమట్టాలు తగ్గిపోతుండగా.. ప్రతి నెలలో 10 శాతం మేర బోర్లు ఎండిపోతుండగా.. మూడు నెలల్లో సుమారు 30 శాతం బోర్లు ఎండిపోతున్నట్లు రెవెన్యూ గ్రౌండ్ వాటర్ లెవెల్ అధికారులు అంచనా వేస్తున్నారు. మూడు నెలలుగా ఎండిపోయిన బోరు బావుల సంఖ్య పెరుగుతుండడంతో... జలమండలి అందించే తాగునీటి కోసం డిమాండ్ అమాంతం పెరిగింది. ముఖ్యంగా అల్లాపూర్, బోరబండ, పర్వత నగర్, పద్మావతి నగర్, కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్, గోపాల్ నగర్, కేపీహెచ్‌బీ కాలనీ 1,2వ ఫేజ్ లు, కూకట్‌పల్లి, బాలానగర్ ప్రాంతాల్లో ట్యాంకర్ల కోసం బుకింగ్‌లు అధిక సంఖ్యలో వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి నీటిని సరఫరా చేయడంలో ఎలాంటి ఇబ్బందులు లేవని... భవిష్యత్తులో డిమాండ్ పెరిగితే దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.

ట్యాంకర్లపై ప్రత్యేక నిఘా..

కూకట్‌పల్లి జలమండలి పరిధిలో తాగునీటి ట్యాంకర్ల బుకింగ్ రెట్టింపు అయింది. కొన్ని కాలనీల్లో బోరుబావులు ఎండిపోవడంతో.. జలమండలి సరఫరా చేసే నీటి కోసం ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతానికి సమస్య లేదు. భవిష్యత్తులో డిమాండ్ పెరిగితే... నీటిని సరఫరా చేసేందుకు కసరత్తు చేస్తున్నాం. ట్యాంకర్ల బుకింగ్ పై ప్రత్యేక నిఘా పెట్టామని జలమండలి అధికారులు తెలిపారు. డొమెస్టిక్ ట్యాంకర్లను కమర్షియల్ ట్యాంకర్లుగా విక్రయిస్తే చర్యలు తప్పవని, నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని కోరుతున్నారు.

నిజాంపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ఇందిరమ్మ కాలనీ ఫేజ్ -2 బాధితులు

అధికారులు పక్షపాత వైఖరి విడనాడాలి

నిజాంపేట కార్పొరేషన్ ఇందిరమ్మ కాలనీ ఫేజ్ -2 బాధితులు..

నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళన

దుండిగల్, మార్చి 5: ప్రభుత్వ అధికారులు పక్షపాత వైఖరి విడనాడాలని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేజ్ -2 వాసులు అన్నారు. రోడ్డుకు అడ్డంగా ఉన్నాయంటూ మంగళవారం హైడ్రాధికారులు, మునిసిపల్, పోలీస్ సిబ్బందితో కలిసి ఇందిరమ్మ కాలనీ ఫేజ్ -2 పేదలకు చెందిన పలు రేకుల గదులను కూల్చివేసిన నేపథ్యంలో బుధవారం బాధితులు నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. వాస్తవానికి కేటీఆర్ కాలనీ నుంచి బాలాజీ హిల్స్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ ఫేజ్ -2 మీదుగా మియాపూర్‌లోని మెట్రో స్టేషన్ వరకు 30 ఫీట్ల రోడ్డు ఉండాలంటూ హైడ్రా అధికారులు తమకు ఉపాధి కల్పిస్తున్న షెడ్లను తొలగించడం బాగానే ఉంది కానీ, బాలాజీ హిల్స్ కాలనీలో కొందరు రోడ్డును ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను ఎందుకు తొలగించలేదని ప్రశ్నించారు. ఓ వ్యక్తి తాను 59 జీవో ప్రకారం సదర్ స్థలాన్ని రెగ్యులరైజ్ చేసుకున్నానని చెబుతున్నాడని, అయితే రోడ్డు స్థలాన్ని ఏ విధంగా చేస్తారో తెలుపాలని డిమాండ్ చేశారు. అయినవాళ్లకు ఆకుల్లో, కానివాళ్లకు కంచాల్లో అన్న రీతిగా అధికారుల తీరు ఉందన్నారు. పేదలు, పెద్దలు అనే తారతమ్యం లేకుండా హైడ్రా అందరికీ ఒకే రకమైన న్యాయం చేయాలన్నారు. అధికారులు పక్షపాతం వీడి తమ ఇంటి ముందున్న ఆక్రమణలను ఏ విధంగా తొలగించారో... బాలాజీ హిల్స్ కాలనీలోని రోడ్డుమీదికి వచ్చే నిర్మాణాలను సైతం అదే విధంగా తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సుమారు అరగంటసేపు మున్సిపల్ కార్యాలయం వద్ద బాధితులు ఆందోళనకు దిగగా , కమిషనర్ ఆందోళనకారులకు సర్ది చెప్పారు. అనంతరం బాధితులు నగరంలోని హైడ్రా కార్యా లయంలో ఫిర్యాదు చేసేందుకు ఇక్కడి నుంచి తరలి వెళ్లారు. కార్యక్రమంలో పలువురు ఇందిరమ్మ కాలనీ ఫేజ్ -2 బాధితులు ఉన్నారు.

ఆస్తి పన్ను చెల్లించకుంటే జప్తు చేస్తాం : డీసీ

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 5: ఆస్తిపన్ను సకాలంలో చెల్లించకుంటే... చట్టరీత్యా ఆస్తులను జప్తు చేస్తున్నట్టు మూసాపేట్ సర్కిల్ ఉప కమిషనర్ వంశీకృష్ణ తెలిపారు. బుధవారం బాలానగర్ ఇండస్ట్రీయల్ ఏరియాలోని ట్రినిటీ మెటల్ ఇండస్ట్రీస్‌ను సీజ్ చేశారు. ఈ ఇండస్ట్రీస్‌కు సంబంధించి రూ.1,15,08,150 ఆస్తి పన్ను పెండింగ్‌లో ఉందని, పలుమార్లు నోటీసులు జారీచేసినా స్పందించకపోవడంతో ఆస్తిని జప్తు చేసినట్లు తెలిపారు. సర్కిల్ పరిధిలో మొండి బకాయిలపై దృష్టి సారించామని... దీర్ఘకాలికంగా పన్నులు చెల్లించనివారికి నోటీసులు జారీ చేస్తున్నామని... స్పందించకుం టే వారి ఆస్తులను చట్టరీత్యా జప్తు చేస్తామని తెలిపారు. సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్తులు కావాలని కోరారు. సర్కిల్ ఏఎంసీలు మురళి, ప్రభాకర్, టాక్స్ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ అజుముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనం సీజ్

అల్లాపూర్ ఫిబ్రవరి 5: అల్లాపూర్ డివిజన్, గాయత్రీనగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాన్ని మూసాపేట సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు బుధవారం సీజ్ చేశారు. అనుమతులు ఒకలా, నిర్మాణం మరోలా చేపడుతుండడంతో స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ యాక్ట్ 1955 ప్రకారం భవనాన్ని సీజ్‌చేసిన అధికారులు ఫ్లెక్సీ అంటించారు. నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ అధికారి రమేశ్ హెచ్చరించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు..

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 5: వసంత నగర్ సెక్షన్ పరిధిలో విద్యుత్ లైన్ మరమ్మత్తు పనుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వాణి ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5గంటల వరకు గోకుల్ ఫ్లాట్స్, కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్, సర్దార్ పటేల్ నగర్, భగత్‌సింగ్‌నగర్ ఫేజ్ -2, వసంత నగర్ కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

నిజాయితీని చాటుకున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 5: రోడ్డుపై దొరికిన పర్సును పోలీసులకు అప్పగించి నిజాయితీని చాటుకున్నాడు ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. కేపీహెచ్‌బీ కాలనీ ఎస్సై లింగం విరాల ప్రకారం.... హైదర్‌నగర్ హెచ్ ఎంటీ హిల్స్ ప్రాంతంలో నివసిస్తున్న భూమ విజయ్‌కుమార్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. రోడ్డుపై వెళ్తుండగా ఓ పర్సు కనిపించగా.. దాన్ని తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించాడు. పోలీసులు... ఆ పర్సులోని ఆధార్ కార్డు ఆధారంగా... కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం, గిద్ద గ్రామానికి చెందిన భూమల ప్రజ్వల్ గౌడ్‌దిగా గుర్తించారు. ఫోన్ నంబర్ లేకపోవడంతో కామారెడ్డిలోని స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారాన్ని అందించి అతని వివరాలను సేకరించారు. పర్సు పోగొట్టుకున్న వ్యక్తి మేడ్చల్‌లో నివాసముంటూ... ర్యాపిడో బైక్ నడుపుతూ జీవిస్తున్నాడు. ఫోన్ ద్వారా ప్రజ్వల్ గౌడ్‌కు సమాచారం అందించి... పోలీస్ స్టేషన్‌కు పిలిపించి పర్సును అందించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

జగద్గిరిగుట్ట, మార్చి 5: గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు . ఈ సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. అవుట్ పోస్ట్ చౌరస్తా సమీపంలో ఈ నెల 2న గుర్తు తెలియని వ్యక్తి(60) అపస్మారక స్థితిలో కనిపించాడు. పోలీసులు అతన్ని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

కుత్బుల్లాపూర్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కైసర్‌నగర్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

దుండిగల్, మార్చి 5: కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని స్థానిక శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ విప్ కేపీ వివేకానంద్ అన్నారు. గాజుల రామారం డివిజన్ పరిధి, కైసర్ నగర్‌లో రూ. 22 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులతో పాటు సుభాశ్ చంద్ర బోస్‌నగర్‌లో రూ.11 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సీసీ రోడ్డు పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను కల్పించేందుకు గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి పలు అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరుస్తామని తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించిన నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడు రుణపడి ఉంటానన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే.. కైసర్‌నగర్‌లోని హనుమాన్ దేవాలయాన్ని సందర్శించి.. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, బౌరంపేట పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు విజయరామ్ రెడ్డి, నేతలు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, మసూద్, చెట్ల వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు

మహిళ లకు ఆర్థిక సాధికారత ఎంతో ముఖ్యం

సీపీఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ

యువతికి సర్టిఫికెట్‌ను ప్రదానం చేస్తున్న సీపీఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ

మాదాపూర్, మార్చి 5: మహిళలకు ఆర్థిక సాధికారత ఎంతో ముఖ్యమని సీపీఐ జాతీయ కార్యదర్శి డా. కె. నారాయణ అన్నారు. కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్ మహిళా సంక్షేమ కేంద్రంలో పలు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న యువతులకు సర్టిఫికెట్‌ల ప్రదానోత్సవాన్ని బుధవారం ఇంద్రజిత్ గుప్తా లో నిర్వహించారు. దీనికి నారాయణతోపాటు ప్రముఖ వైద్యులు డా. డి.ఎన్. కుమార్, డా. డి. ప్రతిభ, స్వామి రామానంద తీర్థ గ్రామీణ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ కిశోర్ రెడ్డి, మహిళా సంక్షేమ కేంద్రం సలహాదారు ఉషారాణి, డైరెక్టర్ జోష్యభట్ల కల్పన, కమిటీ సభ్యులు డా. బి.వి. విజయలక్ష్మి, పి. ప్రేమ్ పావనీ, కృష్ణ కుమారి, వి. లలిత, మమతా ఆరుట్ల, సీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి సంధ్యరాణిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...లింగ సమానత్వాన్ని ముందుకు తీసుకెళ్లడంలో, స్థిరమైన అభివృద్ధిని నడిపించడంలో మహిళల ఆర్థిక సాధికారత కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం వృత్తి విద్య నైపుణ్యాలను పెంపొందించడంతోపాటు నాణ్యతతో కూడిన శిక్షణా కోర్సుల్లో శిక్షణ ఇవ్వాలని అన్నారు. మహిళలకు ఆదాయ ఉత్పాదక అవకాశాలు కల్పించడం కోసం సీఆర్ ఫౌండేషన్ ఆవరణలోని యార్లగడ్డ భాగ్యవతి భవనంలో వివిధ వృత్తివిద్యా కోర్సులను 2004లో ప్రారంభించడం జరిగిందని, కంప్యూటర్, కుట్టు, బ్యూటిషియన్, డ్రెస్ మేకింగ్, మగ్గం, మిషన్ ఎంబ్రాయిడరీ, తదితర కోర్సుల్లో యువతులకు శిక్షణ ఇస్తున్నామని, ఇంగ్లీష్, సోషల్ పై అవగాహన తరగతులు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 13 వేలమంది యువతులు శిక్షణ పొంది స్వయం ఉపాధి పొందుతున్నారని అయన తెలిపారు. యువతులకు విభిన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంకోసం భవిష్యత్తులో మరిన్ని ప్రొఫెషనల్ కోర్సులను ప్రారంభిస్తామని డా. కె. నారాయణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఆర్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

బాలానగర్, మార్చి 5 : ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట, వడ్డెర బస్తీలో ఆయన పాదయాత్ర చేసి.. ప్రజలను సమస్య లు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సామాజిక భవనంలో వాష్ రూమ్ సౌకర్యం లేదని ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కార్పొరేటర్.. వెంటనే సంబంధిత అధికారులను అక్కడికి పిలిపించి సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. డ్రైనేజీ సమస్యలు, వీధిలైట్లు సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాల ని జలమండలి అధికారులకు సూచించారు. సమస్య తలెత్తిన వెంటనే పరిష్కరించేందుకు అధికారులు ముందుండాలని సూచిం చారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ ఆశ, జలమండలి మేనేజర్ తేజ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కాంత్, లక్ష్మణ్ యాదవ్ పాల్గొన్నారు.

దొంగ అరెస్ట్

మియాపూర్, మార్చి 5: తాళం వేసిన ఇండ్లే లక్ష్యంగా దొంగతనానికి పాల్పడుతున్న ఓ దొంగను మియాపూర్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. డీఐ రమేశ్ నాయుడు వివరాల ప్రకారం ...వరంగల్ కాశీబుగ్గ వివేకానంద కాలనీకి చెందిన నాగేలి హేమంత్ సాయి జల్సాలకు అలవాటు పడి ..దొంగతనాలకు పాల్పడడం ప్రారంభించాడు. ఈ క్రమంలో మియాపూర్ మాధవనగర్‌కాలనీలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయురాలు నాన్సీ గత నెల 20న ఉదయం ఇంటికి తాళం వేసి పాఠశాలకు వెళ్లింది. అదే రోజు మధ్యాహ్నం పార్శిల్ రాగా అదే భవనంలో అద్దెకు ఉంటున్న వారికి కాల్‌చేసి పార్శిల్ తీసుకోవాలని సూచించింది. వారు వెళ్లి చూసే సరికి తాళం పగులగొట్టి ఉంది. వెంటనే వారు నాన్సీకి తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. సీసీఎస్ పోలీసుల సహకారంతో నిందితుడు హేమంత్ సాయిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నాడు. అతడి వద్ద నుంచి 57.5 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

IN THE COURT OF THE VII ADDL. DISTRICT & SESSIONS JUDGE AT VIJAYAWADA
O.S.No. 102/2022
Between:
Goberll Prasanthi and 2 Others ...Plaintiffs
And
K. Sai Prasad and 6 Others ...Defendants
Substitute Service of Summons
Defendant No.1 Kaza Sai Prasad
S/o. K. Ramachandra Rao,
R/